# చితికిన గుండె

టి. రాజగోపాలరావు

"బాబూ రారా!" అన్నాడు.

"డబ్బిస్తే....వస్తాను"

ఆ మాట వినిపించుకోకుండా 'ఒక ముద్దియ్యరా' అడిగేడు రాములు.

తన పట్టుదలను విడువకుండా "డబ్బిస్తావా?" అన్నాడు.

ఆ మాట వినిపించుకొని జేబు తడుముకున్నాడు. అట్టే బరువుగా లేదు. నిరుత్సాహపడ్డాడు కాని. చుట్టకోసం దాచుకొన్న డబ్బు చేతికి తగిలింది.

ధైర్యంతో "వుంది యిస్తారా" అన్నాడు.

దగ్గరికి వచ్చేడు బుడ్డోడు. ఎత్తుకొని ముద్దుపెట్టుకున్నాడు. కొడుకు ఎందుకోగాని సంతోషం చూపించక అసహ్యం తెల్పుతున్నాడు. రాములు అర్థంచేసుకోలేకపోయి యింకా సంతోషం పొందుతూ ముద్దెట్టుకున్నాడు.

కొడుకు గట్టిగా "యెముకలు గుచ్చుకుంటున్నాయి" అన్నాడు.

రాములు హృదయం ఖూనీచేసినట్లయింది. సమాధానం చెప్పలేకపోయేడు. తట్టింది యదార్థం మనస్సుకి 'కూడేదిరా?' అన్నాడు.

కొడుకు తెల్పుకున్నాడు....బాధతో తండ్రిని క్షమార్పణ వేడుకోవాలనుకున్నాడు. మనస్సు కుంగిపోతోంది తండ్రిలోని వుద్దేశ్యం తెలిసినప్పటినుంచీకూడా ధైర్యంతెచ్చుకొని "నాకు మూడు మాట్లెందుకు కూడు పెడతావు" అన్నాడు.

కొడుకులోని భావాలకి వుప్పొంగిపోయేడు రాములు. కొడుకులోని భావాలకి-అభిప్రాయాలకి కొన్నిచుమె సంతోషముతో కాణీ చేతిలోపెట్టి తన పూర్తి సంతోషాన్ని వెలిబుచ్చపోతుండగా వెనకనుంచి 'అరేయ్' అన్న స్వరం వచ్చింది.

తన తేలికయెముకలు రిక్షాని ముందుకు లాగేయి. పెద్ద శరీరం మాట్లాడకుండా రిక్షాలో కూచుని "తిన్నగా" పొమ్మనమంది. తీసుకెళ్ళేడు తిన్నగా. జమీందార్లంతా కూచునే మేడలోకి పెద్ద శరీరం దిగి వెళ్ళింది। రాములు రిక్షాను కింద ఆనించి కూచున్నాడు. తన యెముకలు తన శరీరం తనకి అసహ్యం కల్పించేయి. కొడుకుమాటలు చెవుల్లో స్నానంచేస్తున్నాయి. యింకా రాలేదు లోపలకి వెళ్ళిన మనిషి—కోపం వచ్చింది పెద్దశరీరంమీద. కాని, "యిచ్చినా అటువంటివాళ్ళే యివ్వాలి, చిన్నబేరాలు యేం యివ్వగలవు" అన్న అనుభవం అతను మరచిపోలేదు. తగుల్తే యిటువంటి బేరాలే తగలాలనుకున్నాడు ఆ క్షణంలో.

తూలుతూ పెద్దశరీరం బైటికి వచ్చింది.... రాములు పక్కకుతిరిగి ముక్కుమూసుకున్నాడు, శరీరంగల మనిషి లోపల కూచుని ముందుకి లాగరా అన్నాడు. లాగుతున్నాడు, కొట్టు దగ్గర ఆపించేడు. శరీరంమనిషి పంచదార అడిగేరు, నల్లమనిషి డబ్బులు లెక్కపెట్టుకుంటూ లేదన్నాడు. శరీరంమనిషి అడిగేడు 'ఏవిధంగానూ లేదా' అని.

"అయ్యా! మీరా, లోపలకి రండి" అన్నాడు నల్లమనిషి.

పెద్దశరీరం లోపలకి వెళ్ళింది. ఏదో రహస్యం మాట్లాడుకున్నారు. రాములుకి ఆ భాషలోని రమ్యం అర్థంకాలేదు. పెద్దశరీరంమనిషి చాలా రూపాయికాగితా లిచ్చేడు, చిన్న బుట్టతో

పంచదార రాములు రిక్షాలో పెట్టేడు. గుండె బెదిరింది. కొట్లోకి దూకి గల్లా.... అనుకున్నాడు 'లాగరా' అన్న స్వరం ముందుకి నెట్టింది. కొడుకుమాటలు చెవుల్లో రింగుమన్నాయి. సంతోషంతో లాగుతున్నాడు .... నవ్వుకుంటున్నాడు రాములు తనలో. పెద్దశరీరంమనిషి రాములు రిక్షా లాగడంచూసి ఏదో తలకాయ పంకించేడు. రాములు చూసేడు తలపంకింపు. మేడదగ్గర రిక్షా ఆగింది. బుట్ట లోపల పెట్టేడు. పావలా చేతిలో పడింది.

"ఇంకో పావలా యిప్పించండి బాబూ!" అడిగేడు దైన్యంగా.

"యేడిసేవులే పో" అన్నాడు శరీరంమనిషి.

"కష్టజీవులకి పావలాడబ్బు లివ్వడంలో న్యాయంలేదా? బజార్లో అని కడుపుమంట చెప్పుకోబోతుండగా ఎవరో బైటికి గెంటేరు.

"యివ్వరా బాబూ పావలాడబ్బులు" అడిగేడు రాములు.

"యేడిసేవులే యివ్వను పో" అన్నాడు.

"అయితే మీ పావలా మీరే తీసుకోండి. పావలాతో ఇంకో మేడ కట్టెద్దురుగాని" అంటూ పావలా యిచ్చేసేడు.

"తాగి తందానాలాడకు. నీకు డబ్బంటే అంత నిర్లక్ష్యంగా వున్నప్పుడు పావలాయెందుకివ్వాలి పో" అన్న స్వరం రెట్టించింది.

"నేనా తాగింది! అడగండి! యదార్థం తెలుస్తుంది" అనబోతుండగా ఎవరో వీపుమీద గుద్ది ముందుకి తోసేరు. రాములు మాట్లాడలేక పోయేడు. యెముకలగూడు కదలింది. జనం అంతా మూగేరు. పెద్దశరీరంమనిషి మెట్లుదిగి "పిచ్చివాగుడు వాగకు-తాగి తందనాలాడకు పో" అన్నాడు.

పెద్దశరీరంమనిషి చెప్పేది అంతా యదార్థమన్నారు ప్రజలు.

"వాసనేస్తోంది. తాగేడు దొంగవెధవ. పొమ్మనండి, డబ్బులివ్వకండి" అన్నారు పెద్దమనుష్యులు.

"నేనా తాగింది అడగండి యదార్థం" అనబోతూండగా ఎవరో వచ్చి—

.... దుర్విధి ....



"ఏవండీ?! ఈ నెలలో పైగా (జీతంగాక) వచ్చిన రాబడితో నాకు సిల్కుచీరా, వజ్రాల లోలాకులు కొంటామన్నారుగా! అలా ఏడుపు మొహం పెట్టారేం?.... నెలాఖరయిపోయింది గదా, ఏవండీ మీ వాగ్దత్తాలు???"

"నెలాఖరై పోవడమే కాదు, మన జిల్లా కులాసాలజీవితమే ఆఖరయిపోయింది. యీ దుర్దినంతో; పై రాబడీ లేదు. అసలు జీతములేదు. ఈ పట్నంలో పెద్దపౌరులందరూ సభచేసి రేషనింగు రద్దుచేయించారు. నేటితో రేషనింగు ఆఫీసు రద్దు అయిపోయింది. దాంతోబాటు నా ఉద్యోగం కూడా...."

---

"ఏమిట్రా గోల రోడ్డుమీద. వూళ్లో తిరిగే ప్రాప్తిలేదా? నాలుగు డబ్బులు సంపాదించుకొనే ప్రాప్తిలేకుండా ఏడుస్తున్నావు! నెంబరేది?" అన్నాడు.

సాధారణంగా ఎర్రటోపీలు ఆ నెంబరుని ప్రశ్నిస్తూంటాయి.

రాములు ధైర్యంగా వెలిగే రిక్షాలైటులో చూపించేడు. ఎవరో సిరాలేనిపెన్నుతో చీకట్లో అంకెలేసి పొమ్మన్నారు.

"డబ్బులిప్పించరా?" అడిగేడు రాములు.

"నువ్వు తాగుతున్నావు కాబట్టి ఆ డబ్బులు దక్కలేదు. యికనుంచైనా ఆ అలవాటు మానుకో" అన్న తీర్పుచెప్పేడు పెద్దశరీరం మనిషి!

రిక్షా ముందుకి నడిచింది. 'బ్లాక్‌మార్కెటులో అయితే బాగా మెలుగుతారు. మాకు పావలా యిప్పించలేదు' అన్నమాటలు రోజులు గడుస్తున్నా రాములు నములుతూనే వుంటాడు!